## 40-66 అధ్యాయముల సమీక్ష:

# ప్రజలకు ఆదరణ

యెషయా గ్రంథం 40వ అధ్యాయంలో భావబోధ ప్రవృత్తితో ఆరంభమైన ఉత్తేజపూరితమైన మార్పు చివరి అధ్యాయం వరకు కొనసాగుచున్నది. అయితే గ్రంథకర్త క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దమునాటి యెషయా కాదు గాని దేశబహిష్కృతులై యున్నవారిలో ఎవరో తెలియని లేదా ప్రవక్తలై యున్నారని కొందరు సలహా యిచ్చుటకు ఈ మార్పు కారణమయ్యింది. కానీ గ్రంథమంతా కూడా ఆమోజు కుమారుడైన యెషయా చేతనే, క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దములో వ్రాయబడినదని నేను ఒప్పింపబడుచున్నాను. ప్రవృత్తిలో ఒక మార్పు ఉన్నది. అది అంగీకరింపదగినదే, కానీ పుస్తకములోని ఈ విభాగములో వివరింపబడిన పరిస్థితులవలన ఏర్పడిన ఒక మార్పువలన ఇది కలిగినది. ఆయన ఇదివరకటి విషయములలో చేసినట్లే ఇప్పుడు కూడా దీని చర్చనీయాంశమును ఈ అధ్యాయములలో చర్చించుటకు, ప్రవక్త దేవుని ప్రేరేపణ ప్రకారము స్వేచ్ఛగలవాడై యుండెను.

ఇక్కడ మొదలుపెట్టి, యెషయా ప్రస్తుత సిరియా దేశ బెదిరింపునకు ఆవల బబులోను చెర అంతమగునప్పుడు దేవుడు యూదాకు కలుగజేయు విడుదలపై తన దృష్టిని సారించాడు. దేవుడు ఆ విడుదలను కలుగజేయుటకు ఎవరిని నియమించనైయుండెనో అతని పేరు కూడా తెలియజెప్పాడు – పారసీక రాజైన కోరేషు. యెషయా గ్రంథంలోని ఈ అధ్యాయమునకు ముందున్న అధ్యాయములలో ప్రదర్శింపబడినట్లుగానే, తన లోకము గూర్చి తగు శ్రద్ధ వహించు ఉత్తరాధికారి దేవుడే అయియున్నాడు; ఇదే చర్చనీయాంశము ఈ గ్రంథము ముగింపు వరకు కొనసాగుచున్నది.

దైవ సేవకుని ప్రాముఖ్యతను యెషయా 40–66 అధ్యాయాలన్నిటిలోను ప్రకటింపబడి యున్నది. దీనికి ముందున్న అధ్యాయాల్లో, యెషయా (20:3), ఎల్యాకీము (22:20), మరియు దావీదు (37:35) కూడ దైవ సేవకులని సంబోధింపబడుచున్నారు. “దైవ సేవకుడు” గూర్చిన భావము 40 మొదలుకొని 66వ అధ్యాయం వరకు మరింత ప్రాధాన్యతను సంతరించుకొనుచున్నది. “సేవకుని పాటలు”[1] అని పిలువబడు నాలుగింటిని పండితులు గుర్తించారు. ఈ పాటలలో, ఇశ్రాయేలు మరియు మెస్సీయా, “సేవకులు” అని పిలువబడుచున్నారు. ఈ “సేవకుని పాటలు” శ్రమనొందు సేవకుని గూర్చిన గొప్ప వాక్య భాగముతో (యెషయా 52:13–53:12) తారాస్థాయికి చేరుకొనుచున్నవి.

మెస్సీయా సంబంధిత వాక్యభాగములు సహితము 40–66 అధ్యాయములలో మరింత ప్రాధాన్యతగలవగుచున్నవి. ఈ అధ్యాయాలలో నుండి దాదాపు 50 వచనములు క్రొత్త నిబంధనలో ఉల్లేఖించి చెప్పబడియుండగా, ఈ సంఖ్యతో పోల్చినట్లయితే ముందటి అధ్యాయాలలోనుండి 30 వచనములు మాత్రమే తీసికొనబడియున్నవి. ఈ వచనములలో అనేకము మెస్సీయాను సూటిగా సూచించుచున్నవి.

రక్షణ, లేదా విడుదల, మరొక ప్రాధానమైన చర్చినీయాంశమై యున్నది. అది బబులోను చెరనుండి కలుగు విడుదల ప్రకటనతో ప్రారంభమై – ఇశ్రాయేలుకు మాత్రమే కాదు, కానీ

దేవున్ని గౌరవించుచు ఆయనకు లోబడే సమస్త దేశములకు కలుగు – రక్షణ వాగ్దానముతో ముగియుచున్నది. ఈ చర్చినీయాంశములు దేశ బహిష్కృతులైన ఇశ్రాయేలీయులే అక్షరాలా తిరిగి స్వదేశమునకు వచ్చుట మరియు మెస్సీయా రాకడవలన పరిణమించు రక్షణను ప్రస్తావించుచున్నవి.